సంపుటి :02 సంచిక :80 పేజీలు :05
వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com
Voice of the people

గురువారం 08, మే 2025

ఉష్ణోగ్రతలు
కనిష్ఠం : 26
గరిష్ఠం : 36

## బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం శిక్షార్హం



- ఇకపై ముమ్మరంగా పోలీస్ పేట్రోలింగ్
- ఎక్కడికక్కడే మందుబాబులపై చర్యలు
- బుధవారం ఒక్కరోజే 221 మంది పోలీస్ యాక్ట్ కేసులు
- వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్

5లో..

## పుష్కరాలకు వచ్చే భక్తులకు పటిష్ట భద్రత చర్యలు

మల్టీ జోన్ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి

3లో..

కాళేశ్వరం లో భద్రత చర్యలపై పర్యవేక్షణ



# వైద్యుల మధ్య జగడం

## రోగులకు సంకటం

- రెగ్యులర్, కాంట్రాక్ట్ వైద్యుల మధ్య కోల్డ్‌వార్
- వారం రోజులుగా కొనసాగుతున్న వివాదం
- రెగ్యులర్ వైద్యులు సక్రమంగా విధులకు రావడం లేదని కాంట్రాక్ట్ వైద్యుల ఆరోపణ
- సరిగా వైద్యసేవలు అందకపోవడంతో ప్రైవేటు దవాఖానలకు రోగులు
- వేలకు వేలు ఫీజుల చెల్లింపులు

వరంగల్ లోనర్సంపేట జిల్లా ఆసుపత్రి పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న రెగ్యులర్ వైద్యులు, కాంట్రాక్ట్ వైద్యులు రెండుగా విడిపోయారు. రెగ్యులర్ వైద్యులు సొంత పనులు చూసుకుంటూ విధులకు సక్రమంగా రావడం లేదని కాంట్రాక్ట్ వైద్యులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ విధులు నిర్వర్తించే రెగ్యులర్ వైద్యులు ఏరికోరి నర్సంపేట దవాఖానను ఎంచుకున్నారు. ఎందుకంటే నర్సంపేట పట్టణం వరంగల్‌కు అతి సమీపంలో ఉండడమే కారణం. భూపాలపల్లి, ములుగు, జనగామ, మహబూబాబాద్ వంటి ప్రాంతాలు వరంగల్‌కు దూరంగా ఉండడంతో అక్కడికి ఎవరూ వెళ్లేందుకు ఇష్టపడడం లేదు. బండి స్టార్ట్ చేస్తే అరగంటలో నర్సంపేటకు వెళ్లే రవాణా సౌకర్యం ఉండడంతో వైద్యులు నర్సంపేట జిల్లాఆస్పత్రి వైపే మొగ్గు చూపుతున్నారు. వీరితో పాటు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వైద్యులు కూడా ఈ ఆస్పత్రిలో వైద్య సేవలు అందిస్తున్నారు.

– అక్షర దర్బార్, నర్సంపేట

2లో..






- ముగ్గురు పోలీసులు దుర్మరణం, ఒక ఎస్సైకి గాయాలు
- మృతులు తెలంగాణ గ్రేహౌండ్ జూనియర్ కమాండోలు
- గాయపడిన ఎస్సై స్వగ్రామం వరంగల్ పైడిపల్లి
- కూంబింగ్ చేస్తుండగా బీజాపూర్ జిల్లా లంకపల్లి వద్ద ఘటన

తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి ముగ్గురు గ్రేహౌండ్స్ జూనియర్ కమాండోలు మృతిచెందారు. ఒక ఎస్సై గాయపడ్డారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం... ములుగు జిల్లా వాజేడు మండలం సరిహద్దులో గల బీజాపూర్ జిల్లా లంకపల్లి అటవీ ప్రాంతంలో మావోయిస్టులు గతంలో పోలీసులను టార్గెట్ చేస్తూ మందుపాతరలు అమర్చారు. కర్రెగుట్ట ప్రాంతంలో 20 రోజులుగా ఆపరేషన్ కగార్ కొనసాగుతున్న నేపథ్యంలో గ్రేహౌండ్స్ దళాలు అడవిని జల్లెడపడుతున్నాయి. ఈ క్రమంలో గ్రేహౌండ్స్ బలగాలు కూంబింగ్ చేస్తుండగా గురువారం ఉదయం వాజేడు మండలం సరిహద్దులో గల చత్తీస్ గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాకు చెందిన లంకపల్లి అటవీ ప్రాంతంలో మందుపాతర పేలింది. కూంబింగ్ నిర్వహిస్తున్న గ్రహౌండ్స్ బలగాల్లో జూనియర్ కమాండోలు శ్రీధర్, సందీప్, పవణ్ కల్యాణ్ ఈ ఘటనలో మృతి చెందారు. వీరి వెంట ఉన్న ఎస్సై రణధీర్ గాయపడ్డారు. మృతి చెందిన ముగ్గురు జూనియర్ కమాండోలు కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ, కొత్తగూడెంతో పాటు కామారెడ్డి జిల్లా వాసులని తెలిసింది. తీవ్రంగా గాయపడిన ఎస్సై రణధీరు వరంగల్ మండలంలోని పైడిపల్లి గ్రామస్తుడని సమాచారం.

– అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

4లో..

# లంకపల్లిలో పేలిన ల్యాండ్ మైన్



## అక్రమ గ్రావెల్ దందా ఆపాలి

- గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్
- పేసా చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న అధికార యంత్రాంగం
- ఇసుక క్వారీలో ఉపాధి కోల్పోతున్న స్థానిక ఆదివాసులు



## కాజీపేట ఏసీపీగా ప్రశాంత్ రెడ్డి

5లో..

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కాజీపేట ఏసీపీగా పి ప్రశాంత్ రెడ్డి నియమితులయ్యారు. టీజీ సైబర్ సెక్యూరిటీ బ్యూరోలో డీఎస్పీగా పనిచేస్తున్న ప్రశాంత్ రెడ్డిని కాజీపేట ఏసీపీగా నియమిస్తూ డీజీపీ జితేందర్ గురువారం ఉత్తర్వులు విడుదల చేశారు. గతంలో కాజీపేట ఏసీపీగా పనిచేసిన తిరుమల్ హైడ్రా ఏసీపీగా కొద్ది రోజుల క్రితం బదిలీపై వెళ్లిన విషయం తెలిసిందే. – అక్షరదర్బార్, కాజీపేట

# క్షతగాత్రులకు పరామర్శ..



అక్షర దర్బార్, పరకాల : గత రెండు రోజుల క్రితం కాళేశ్వరం వెళ్ళి వస్తూ కాటారం మండల పరిధిలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హనుమ కొండ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బొచ్చు రమేష్ ను వారి కుటుంబ సభ్యులను ఎన్ఎస్ యూఐ రాష్ట్ర మాజీ కార్యదర్శి, పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు డా. మడికొండ శ్రీను పరామర్శించారు.

## భూ సమస్యల పరిష్కారానికే

# భూభారతి సదస్సులు

**జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

అక్షర దర్బార్, పరకాల : భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. భూ భారతీ రెవెన్యూ సదస్సులో భాగంగా గురువారం నడికూడ మండల కేంద్రంలో, నడికూడ మండలం చర్లపల్లి గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ, దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్ డెస్క్ తదితర వాటిని సందర్శించి, రైతుల నుండి అర్జీలు స్వీకరిస్తున్న తీరును పరిశీలించారు. సదస్సులతో భేటీ అయ్యి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని సందేహాలను నివృత్తి చేశారు. సదస్సులలో పరకాల ఆర్డీఓ నారాయణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మంగీలాల్, గృహ నిర్మాణ శాఖ అధికారి రవీందర్, తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో విమల, మండల వెరిఫికేషన్ అధికారి హారిక, ఇతర అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం నడికూడ మండలంలోని చర్లపల్లిలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు.





# సంగీత దర్శకుడు షాయక్ పర్వేజ్ మృతి



సినీ సంగీత దర్శకుడు షాయక్ ఫర్వేజ్ అకాల మృతి పరిశ్రమకు తీరనిలోటని ప్రముఖ సినీ సంగీత దర్శకులు యశో కృష్ణ అన్నారు. సంగీత దర్శకుడిగా అనేక సీరియల్ లకు పనిచేసి దర్శకుడు గా "మహా ప్రచండ" సినిమాకు దర్శకత్వం వహిస్తూ షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ చివరి దశలో ఉన్న సమయంలో గుండెపోటుతో హఠాన్మరణం పొందారు. షాయక్ పర్వేజ్ తన సంపాదన సర్వం సినీ కార్మికుల కోసం ధారపోశారు.. కరోనా సమయంలో ఎంతో మందికి ఆకలి కష్టాలను తీర్చారు. తనకంటూ.. తన కుటుంబానికంటూ ఏమి మిగిల్చుకోలేకపోయారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు. ప్రస్తుతం వారి కుటుంబం అనేక ఆర్థిక సమస్యల్లో చిక్కుకొని పోయింది. ఒక సినీ కార్మికుడి కుటుంబం కష్టాల బారి నుండి గట్టెక్కడానికి తోటి సినీ కార్మికులుగా మనమంతా వారి కుటుంబానికి చేయూతనిచ్చి ఆదుకోవడానికి సంగీత దర్శకుడు యశో కృష్ణ తెలిపారు,

## నూతన వధూవరులకు

# సోదా ఆశీర్వదాలు



అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలోని 18వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల దేవేందర్- అమృత దంపతుల కూతురు అద్భుత-కృష్ణ ప్రసాద్ లా వివాహం ఎఫ్ జే ఫంక్షన్ హాల్ లో జరగగా ఆ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సోదా రామకృష్ణ , పట్టణ అధ్యక్షులు కొయ్యాడ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సమన్వయ కమిటీ సభ్యులు ఏకు రాజు, పసుల రమేష్, మార్క రఘుపతి గౌడ్, బండి సదానందం గౌడ్, ఏకు రవి కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, శాంతి కుమార్, కుమార్, ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నివాళులర్పించిన చల్లా



అక్షర దర్బార్, సంగెం : సంగెం మండలం గవిచెర్ల గ్రామానికి చెందిన ఆగపాటి శ్రీనివాస్ గుండెపోటుతో మృతి చెందారు. కాగా, విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శ్రీనివాస్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## వైద్యుల మధ్య జగడం

# రోగులకు సంకటం

- రెగ్యులర్, కాంట్రాక్ట్ వైద్యుల కోల్డ్‌వార్
- వారం రోజులుగా కొనసాగుతున్న వివాదం
- రెగ్యులర్ వైద్యులు సక్రమంగా విధులకు రావడం లేదని కాంట్రాక్ట్ వైద్యుల ఆరోపణ
- సరిగా వైద్యసేవలు అందకపోవడంతో ప్రైవేటు దవాఖానలకు రోగులు
- వేలకు వేలు ఫీజుల చెల్లింపులు

**"వరంగల్ లో నర్సంపేట జిల్లా ఆసుపత్రి పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న రెగ్యులర్ వైద్యులు, కాంట్రాక్ట్ వైద్యులు రెండుగా విడిపోయారు. రెగ్యులర్ వైద్యులు సొంత పనులు చూసుకుంటూ విధులకు సక్రమంగా రావడం లేదని కాంట్రాక్ట్ వైద్యులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ విధులు నిర్వర్తించే రెగ్యులర్ వైద్యులు ఏరికోరి నర్సంపేట దవాఖానను ఎంచుకున్నారు. ఎందుకంటే నర్సంపేట పట్టణం వరంగల్‌కు అతి సమీపంలో ఉండడమే కారణం. భూపాలపల్లి, ములుగు, జనగామ, మహబూబాబాద్ వంటి ప్రాంతాలు వరంగల్‌కు దూరంగా ఉండడంతో అక్కడికి ఎవరూ వెళ్లేందుకు ఇష్టపడడం లేదు. బండి స్టార్ట్ చేస్తే అరగంటలో నర్సంపేటకు వెళ్లే రవాణా సౌకర్యం ఉండడంతో వైద్యులు నర్సంపేట జిల్లాఆస్పత్రి వైపే మొగ్గు చూపుతున్నారు. వీరితో పాటు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వైద్యులు కూడా ఈ ఆస్పత్రిలో వైద్య సేవలు అందిస్తున్నారు."**




**అక్షరదర్బార్, నర్సంపేట :**

నర్సంపేట దవాఖానలో విధులు నిర్వర్తిస్తున్న రెగ్యులర్ వైద్యులకు పలుచోట్ల సొంత ప్రైవేటు ఆసుపత్రులు ఉన్నాయి. వారు ప్రభుత్వ దవాఖాన కంటే తమ ఆసుపత్రుల్లోనే ఉండిపోతున్నారని కాంట్రాక్ట్ వైద్యులు ఆరోపిస్తున్నారు. దీంతో వైద్యచికిత్సల భారం తమపై పడుతుందని వాపోతున్నారు. సాధారణంగా రెగ్యులర్ వైద్యులు ఓపీ చూస్తారు. ప్రత్యేక విభాగాల్లో రోగులకు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలి. మెడిసిన్ అవసరమైన వారికి రాసి ఇవ్వాలి. కానీ.. ప్రస్తుతం దవాఖానలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వైద్యులే ఓపీ, ఇన్ పేషెంట్లకు చికిత్స అందిస్తున్నారు. జూనియర్ కాంటాక్ట్ ఔట్‌సోర్సింగ్ వైద్యులపై రోజురోజుకూ భారం పెరుగుతుందని, రోజూ తామెందుకు చూడాలని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వారం రోజులుగా ఈ వివాదం జరుగుతున్నది. తాజాగా వివాదం మరింత ముదిరింది. ఇప్పటికే ఈ విషయం ఆస్పత్రి సూపరింటెండెంట్ దృష్టికి కూడా వెళ్లింది. ఆయన ఇరువర్గాలను పిలిచి.. సముదాయించినట్లు సమాచారం. ఇప్పటికైనా సమస్య గాడిలో పడుతుందా? లేదా అనేది వేచి చూడాల్సిందే.

**రోగులకు ఇబ్బందులు..**

వైద్యాధికారులు, సిబ్బంది రెండువర్గాలుగా విడిపోయి గొడవలు పడుతుండడంతో రోగులకు సరైన వైద్యసేవలు అందడం లేదు. వైద్యులు ఎవరికి వారు చేతులు ఎత్తేస్తుండడంతో ప్రజలు నిస్సహాయులు అవుతున్నారు. జిల్లాస్థాయి ఆసుపత్రిలో అన్ని విభాగాల వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాల్సి ఉన్నప్పటికీ, వైద్యులు ఆ పని చేయకపోవడంతో రోగులు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొన్నది. అక్కడ వేలకు వేలు డబ్బు ఖర్చుపెట్టి, జేబులకు చిల్లులు పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి జిల్లా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య ◌ం అందించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. వైద్యుల గైర్హాజరుపై నజర్ వేయాలని కోరుతున్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిని ఉపేక్షించొద్దని కోరుతున్నారు.

## పర్లపెల్లిలో ధాన్యం

# కొనుగోలు కేంద్రం ప్రారంభం



అక్షర దర్బార్ మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి మండలం పర్లపల్లి గ్రామంలో గురువారం జీవన జ్యోతి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సోదరుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రం మరింత పురోగతి సాధించాలని వారిని అభినందించారు ఈ కార్యక్రమం లో సివిల్ సప్లయిస్, బియ్యం తాసిల్దార్ సునీత రెడ్డి ఎంపీడీవో సుభాష్ చంద్రబోస్ చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహమ్మద్ రఫీ ఏపీఎం అంబాల రవివర్మ సి సి లు ప్రవీణ్, శ్రీనివాస్, బాబురావు హాజరయ్యారు,

## దరఖాస్తులను

# పరిశీలించండి

**భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ**



అక్షర దర్బార్, భూపాలపల్లి : రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం రేగొండ మండలంలోని దమన్నపేట రైతు వేదిక, తిరుమలగిరి గ్రామంలోని జిల్లా, మండల పరిషత్ పాఠశాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి నూతన ఆర్ఓఆర్ రెవెన్యూ చట్టంపై పైలట్ ప్రాజెక్టు కింద రేగొండ మండలాన్ని ఎంపిక చేసి రైతుల నుండి సలహాలు, సూచనలు, భూ సంబంధత సమస్యల దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని 11 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాల్సి ఉండగా ఇప్పటి వరకు 8 గ్రామాల్లో సదస్సులు పూర్తి అయినట్లు తెలిపారు కార్యక్రమాల్లో ఆర్డిఓ రవి, తహసీల్దార్లు శ్వేతా, సత్యనారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ సుజాత వ్యాఖ్యలు

# అత్యంత దుర్మార్గం

### బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గోగుల రాణి రుద్రమరెడ్డి

అక్షర దర్బార్, నర్సంపేట : ఆపరేషన్ సిందూర్ పై ప్రొఫెసర్ సూరెపల్లి సుజాత చేసిన పోస్ట్ అత్యంత దుర్మార్గమైన చర్య అని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గోగుల రాణి రుద్రమరెడ్డి అన్నారు. గురువారం నర్సంపేట పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ పై యావత్ ప్రపంచమంతా భారత్ కు మద్దతు ఇస్తుంటే సుజాత లాంటి కొంతమంది అర్బన్ నక్సల్స్ దేశ సమగ్రతకు భంగం కలిగించేలా మాట్లాడుతున్నారని వీరి మాటలు దేశ సమగ్రతను దెబ్బతీసేలా ఉన్నాయని మండిపడ్డారు. 26 మంది మహిళల సిందూరాన్ని తుడిచేసిన రోజు ఇలాంటి అర్బన్ నక్సల్స్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. సీఎం వెంటనే ఆమెపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశ సమగ్రతకు భంగం కలిగించే విధంగా ఎవరు ప్రవర్తించినా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ తరపున ఆమె డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి,నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న) కూనమల్ల పృథ్వీరాజ్, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ పొదిల్లా రామచందర్, గంగిడి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



అక్షర దర్బార్ Voice of the people
www.aksharadarbar.com
గురువారం
08.05.2025
03


నష్టపరిహారం చెల్లించాలంటూ అధికారులను అడ్డుకుంటున్న భూనిర్వాసిత రైతులు (ఫైల్)

## నష్ట పరిహారం చెల్లిస్తేనే

# సహకరిస్తాం

- హైవేలో విలువైన భూములను కోల్పోతున్నాం
- ప్రభుత్వం న్యాయం చేయాలి
- రెవెన్యూ అధికారులు రైతుల మధ్య చిచ్చుపెట్టడం సరికాదు
- అభివృద్ధి పేరుతో రైతుల ఉసురు తీయొద్దు
- అధికారులకు తేల్చి చెప్పిన భూనిర్వాసిత రైతులు

అక్షర దర్బార్ మొగుళ్లపల్లి : గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే విస్తరణ పనుల కోసం గత వారం రోజుల నుండి వ్యవసాయ భూములలో హద్దులు దాటుతున్న రెవెన్యూ, పోలీసు సిబ్బందితో భూములు కోల్పోతున్న రైతుల మధ్య వాగ్వివాదం తరచూ చోటు చేసుకుంటోంది. ఇరువర్గాలు భిన్నాభిప్రాయాలతో గందరగోళం ఏర్పడింది. రెవెన్యూ అధికారులను రైతులు గత రెండు రోజుల క్రితం సుమారు 100 మంది అడ్డుకున్నారు. భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారంగా ఎకరానికి రూ.40 లక్షలు చెల్లించాలని రైతులు స్పష్టం చేస్తుండగా.. ఎకరాన రూ.23 లక్షల చొప్పున రైతులు అంగీకరించారని నలుగురు ఎకౌంట్లో డబ్బులు కూడా ప్రభుత్వం జమ చేసిందని స్థానిక రెవెన్యూ అధికారులు ప్రకటనలు చేస్తున్నారు. రెవెన్యూ, రైతులు విభిన్నంగా ప్రకటనలు చేస్తున్నారు దీనికి సంబంధించిన పూర్తి వివరాల కోసం అక్షర దర్బార్ పలువురు రైతుల నుండి అభిప్రాయాలను సేకరించింది.

### ఎకరా రూ.40 లక్షలు చెల్లించాలి

**మోరే రవీందర్ రెడ్డి, రైతు**



గ్రీన్ ఫీల్డ్ నేషన్ హైవేలో భూములు కోల్పోతున్న భూనిర్వాసితులకు ఎకరా రూ.40 లక్షలు పరిహారంగా చెల్లిస్తేనే అధికారులకు సహకరిస్తాం. పోలీసుల సహకారంతో రైతుల భూములను బలవంతంగా లాక్కోవడం సరికాదు.

### 98శాతం రైతులు ఒప్పుకోలేదు

**అరికాంతపు కృష్ణారెడ్డి, రైతు**



హైవే రోడ్డులో సుమారు 100 మంది రైతుల భూములు కోల్పోతున్నారు.. వారిలో ఒక్కరు ఇద్దరు రైతులు రూ.23 లక్షలకు ఒప్పుకున్నా మిగతా 98% రైతులు ఒప్పుకోలేదు. రెవెన్యూ అధికారులు రైతుల మధ్య చిచ్చు పెట్టడం అన్యాయం..

### అభివృద్ధి పేరుతో ఉసురు తీయొద్దు

**బండారి రవీందర్, రైతు**



హైవే రోడ్డుకు సారవంతమైన భూములను లాక్కొని నామమాత్రం నష్టపరిహారం కట్టిస్తామంటే మేము ఒప్పుకోం.. అభివృద్ధి పేరుతో చిన్న సన్నకారు రైతుల ఉసురు తీయొద్దు. తమకు న్యాయం జరిగేంత వరకు ఐక్యమత్యంతో పోరాడుతాం.

### రైతులు సహకరించాలి

**తహసీల్దార్, జాలి సునీతారెడ్డి**



ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశానుసారం తాము విధులు నిర్వహిస్తున్నాం.. అభివృద్ధి పనులను అడ్డుకోవడం చట్టప్రకారం నేరం. స్థానిక భూముల ప్రస్తు తం ఉన్న రేటుతో సమానంగా ఎకరా 23 లక్షలకు ప్రభుత్వం భూ నిర్వాసితులకు చెల్లిస్తోంది. ఇప్పటికైనా రైతులు అభివృద్ధి పనులకు సహకరించాలి.

### అభివృద్ధి పనులను అడ్డుకోవద్దు

**ఎస్సై బి.అశోక్**



ప్రజల కోసం చేస్తున్న అభివృద్ధి పనులను చేపడుతున్న చట్టాలను ప్రభుత్వ ఆదేశాలను ప్రతి ఒక్కరు గౌరవించాలి. అభివృద్ధి పనులను అడ్డుకుంటే స్థానిక ప్రజలకే నష్టం వాటిల్లుతుంది. ప్రజలు సహకరించాలి..

## ఆయిల్ పామ్ సాగుపై అవగాహన




అక్షర దర్బార్,శాయంపేట : మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామానికి చెందిన మాడ బుచ్చిరెడ్డి తోటలో గురువారం ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు హార్టికల్చర్ అధికారి మధులిక అవగాహన కల్పించారు. తక్కువ పెట్టుబడి, తక్కువ శ్రమతో ఆయిల్ పామ్ సాగు చేపట్టి అధిక లాభాలు పొందవచ్చని అన్నారు. సాగులో మెలుకువలు, సస్యరక్షణ చర్యలు, ఆయిల్ ఫామ్ లో అంతర పంటల సాగు, డ్రిప్ ఇరిగేషన్ సిస్టం, ప్రభుత్వం నుంచి రాయితీలు,నీటి యజమాన్యం పద్ధతులపై వివరించారు. ఆయిల్ పామ్ సాగు లాభదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, దేవేందర్ రెడ్డి, రైతులు దుంపల మహేందర్ రెడ్డి, దూదిపాల నాగేశ్వర్ రెడ్డి, సంతోష్, మెతుకు తిరుపతిరెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీ పుష్కరాల భద్రతా

# ఏర్పాట్ల పరిశీలన

### పరిశీలించిన ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్పీ కిరణ్ ఖరే



అక్షర దర్బార్ భూపాలపల్లి క్రైమ్ : ఈ నెల 15 నుంచి 26 వ తేదీ వరకు 12 రోజుల పాటు జరిగే కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయనున్నట్లు మల్టీ జోన్ ఐజీ ఎస్ .చంద్ర శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎస్పీ కిరణ్ ఖరే తో కలిసి కాళేశ్వరంలో దేవాలయ పరిసర ప్రాంతాలు, పార్కింగ్ ఏరియాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, భక్తుల క్యూ లైన్ లు, పుష్కర ఘాట్ల వద్ద భద్రతా చర్యలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, కాటారం, భూపాలపల్లి, డీఎస్పీలు రామ్ మోహన్ రెడ్డి, సంపత్ రావు, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మహాదేవ్ పూర్ సీఐ రాం చందర్ రావు, కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి, జిల్లా పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి

# విగ్రహ ప్రతిష్ఠాపన

### పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

అక్షర దర్బార్, తొర్రూరు : మండలంలోని గుర్తూరు గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని మొక్కుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా నెల్లికుదురు మండలంలోని మేచరాజుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు తూర్పాటి లక్ష్మణ్ కుమార్తె వివాహం ఉమ్మగాని రవీందర్ గౌడ్ ఫంక్షన్ హాల్లో జరగగా, మాజీ మంత్రి దయాకర్ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.





# పోగొట్టుకున్న మొబైల్స్ అప్పగింత

అక్షర దర్బార్, చిట్యాల : ఇటీవల పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను రికవరీ చేసి చిట్యాల పోలీస్ స్టేషన్లో గురువారం ఎస్ఐ శ్రవణ్ కుమార్, ట్రైనీ ఎస్సై హేమ బాధితులకు అందజేశారు. వివరాల్లోకి వెళ్తే.. భూపాలపల్లికి చెందిన మేడిపల్లి కుమార్ 6 నెలల క్రితం, చిట్యాల గ్రామానికి చెందిన అవినాష్, గుండా తిరుపతి కి చెందిన మొబైల్స్, నేరేడుపల్లి గ్రామానికి చెందిన తుపాకుల రాజేందర్ కి చెందిన మొబైల్ ఫోన్ ను పోగొట్టుకొని చిట్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను రికవరీ చేసి గురువారం బాధితులకి అందజేశారు.



www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people

# బాధితులకు బాసటగా నిలవాలి

## - రెడ్ క్రాస్ దినోత్సవంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



అక్షరదర్బార్, హనుమకొండ: హైదరాబాద్ రాజభవన్ సంస్కృతి కమ్యూనిటీ హాల్ లో గురువారం ప్రపంచ రెడ్ క్రాస్, అంతర్జాతీయ తలసీమియా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్, రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జిష్ణుదేవ్ వర్మ పాల్గొని రెడ్ క్రాస్ ఫౌండర్ 'జీన్ హెన్రీ డ్యూనాంట్' చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బ్లడ్ స్టీమ్ సెల్ డోనార్ అవర్నెస్, రిజిస్ట్రేషన్ కు సంబందించిన పోస్టర్ ను ఆవిష్కరించి, రాష్ట్రంలో తలసీమియా పిల్లల పరిస్థితులపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ కాన్సర్, తలసీమియా బాధితులకు బాసటగా నిలిచి ఆదుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ అవార్డు ప్రదానోత్సవంలో హనుమకొండ రెడ్ క్రాస్ లోని తలసీమియా సెంటర్ కు సీఎస్ ఆర్ ఫండ్ లో భాగంగా రూ.11 లక్షల అరవై ఎనిమిది వేళా ఏడువందల నలబై విలువ గల పది అడ్వాన్స్ హాస్పిటల్ బెడ్స్ డొనేట్ చేసినందుకు బన్ను ఆరోగ్యదా సేవ సొసైటీ ప్రతినిదులు వీరమళ్ళ కిరణ్ కుమారి, చంద్రజిత్ రెడ్డి, డాక్టర్ వీరమళ్ళ చరంజిత్ రెడ్డిలు రెడ్ క్రాస్ అవార్డు తెలంగాణ రాష్ట్ర గవర్నర్, రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పిన్సిపల్ సెక్రటరీ, తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఎం దాన కిషోర్, హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి విజయచందర్ రెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యుడు ఈవీ శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

# ఇసుక లారీకీ మరో ప్రాణం బలి

*కాటారంలో వ్యక్తిని ఢీకొట్టిన ఇసుకలారీ

*అక్కడికక్కడే మృతిచెందిన రాజలింగు



అక్షర దర్బార్,కాటారం :జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం ప్రధాన రహదారిపై ఇసుకలారీ మరో నిండు ప్రాణం బలిగొన్నది.రోజు వారిలా అందరితో సందడిగా గడుపుతున్న ఆ కుటుంబంలో ఇసుకలారీ అనే మహమ్మారి ఇంటిపెద్దను దూరం చేసింది. వివరాల్లోకి వెళ్తే.. కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన తుల్సెగారి రాజలింగు( 55) కొత్తపల్లి వైపు నుండి ధన్వాడకు వస్తుండగా మహదేవపూర్ ప్రాంతం నుండి వస్తున్న ఇసుకలారీ చింతకాని క్రాస్ వద్ద ఢీకొట్టింది.ఈ ఘటనలో రాజలింగు అక్కడికక్కడే మృతిచెందాడు.కాగా మృతుడికి భార్య,ఇద్దరు కుమారులు,కుమార్తె ఉంది.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

# జిల్లా మహాసభలను జయప్రదం చేయండి




అక్షర దర్బార్, కేసముద్రం : మే 18న కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీ సాయి గార్డెన్లో జరిగే సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్, సీపీఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్ అన్నారు. గురువారం కేసముద్రం మున్సిపల్ పరిధిలో ఏఐటీయూసీ అనుబంధ సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ అనేక సంవత్సరాలు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను సంస్కరణ పేరుతో చట్టాలను సవరించి కార్మికుల శ్రమను అప్పనంగా దోచుకునేందుకు కుట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు. కేసముద్రంలో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధ్యక్షులు వడ్డే బోయిన లక్ష్మీనరసయ్య, రాజబోయిన శ్రీను, నరముల యాకయ్య, బిచ్చు, రాజు, యాకయ్య, రెంటాల వెంకన్న, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల వినియోగాన్ని తగ్గించాలి



అక్షర దర్బార్, ఆత్మకూర్ : అవసరం మేరకే రైతులు ఎరువులు వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు రాములు, ప్రశాంత్ సూచించారు. శుక్రవారం పెద్దాపురం లో జిల్లాలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం జరిగింది.ఇందులో ప్రధానంగా తక్కువ యూరియా అనగా సిఫారసు మేరకు మాత్రమే వాడాలని తద్వారా సాగు ఖర్చును తగ్గించుకోవచ్చు అని సూచించారు. అవసరం మేరకు రసాయనాలను వాడుకోవాలని లేదంటే నేల నీరు కాలుష్యమై మానవాళికి వ్యాధులు సంక్రమిస్తాయని తెలియజేశారు. నేల ఆరోగ్యాన్ని కాపాడాలంటే సిఫారసు మేరకు మాత్రమే రసాయనాలను వాడాలని సూచించారు. అదేవిధంగా ప్రతి రైతు కచ్చితంగా విత్తనాలు ఎరువులు పురుగు మందులు కొనుగోలు చేసేటప్పుడు రసీదు తీసుకోవాలని సూచించారు. తద్వారా రైతులకు పంట నష్టం అయితే రైతు నష్టపోకుండా నష్టపరిహారాన్ని పొందే అవకాశం ఉందని సూచించారు. రైతులు కచ్చితంగా పంట మార్పిడిని చేయాలని తద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుతూ ఆర్థికంగా రైతులు బలపడాలని సూచించారు అదేవిధంగా చెట్లను పెంచాలని తద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించవచ్చు అని సూచించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి.యాదగిరి, వ్యవసాయ విస్తరణ అధికారి జి.ప్రవళిక, రైతులు పాల్గొన్నారు.

# లంకపల్లిలో పేలిన ల్యాండ్ మైన్

- ముగ్గురు పోలీసులు దుర్మరణం, ఒక ఎస్సైకి గాయాలు
- మృతులు తెలంగాణ గ్రేహౌండ్ జూనియర్ కమాండోలు
- గాయపడిన ఎస్సైది వరంగల్ పైడిపల్లి
- కూంబింగ్ చేస్తుండగా బీజాపూర్ జిల్లా లంకపల్లి వద్ద ఘటన




అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి: తెలంగాణ- ఛత్తీస్ గఢ్ సరిహద్దులో మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి ముగ్గురు గ్రేహౌండ్స్ జూనియర్ కమాండోలు మృతిచెందారు. ఒక ఎస్సై గాయపడ్డారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం... ములుగు జిల్లా వాజేడు మండలం సరిహద్దులో గల బీజాపూర్ జిల్లా లంకపల్లి అటవీ ప్రాంతంలో మావోయిస్టులు గతంలో పోలీసులను టార్గెట్ చేస్తూ మందుపాతరలు అమర్చారు. కర్రెగుట్ట ప్రాంతంలో 20 రోజులుగా ఆపరేషన్ కగార్ కొనసాగుతున్న నేపథ్యంలో గ్రేహౌండ్స్ దళాలు అడవిని జల్లెడపడుతున్నాయి. ఈ క్రమంలో గ్రేహౌండ్స్ బలగాలు కూంబింగ్ చేస్తుండగా గురువారం ఉదయం వాజేడు మండలం సరిహద్దులో గల చత్తీస్ గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాకు చెందిన లంకపల్లి అటవీ ప్రాంతంలో మందుపాతర పేలింది. కూంబింగ్ నిర్వహిస్తున్న గ్రహౌండ్స్ బలగాల్లో జూనియర్ కమాండోలు శ్రీధర్, సందీప్, పవణ్ కల్యాణ్ ఈ ఘటనలో మృతి చెందారు. వీరి వెంట ఉన్న ఎస్సై రణధీర్ గాయపడ్డారు. మృతి చెందిన ముగ్గురు జూనియర్ కమాండోలు కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ, కొత్తగూడెంతో పాటు కామారెడ్డి జిల్లా వాసులని తెలిసింది. తీవ్రంగా గాయపడిన ఎస్సై రణధీరు వరంగల్ మండలంలోని పైడిపల్లి గ్రామస్తుడని సమాచారం.

### - హెలికాప్టర్ ద్వారా తరలింపు

రెండు రాష్ట్రాల సరిహద్దులోని ఛత్తీస్ గడ్ రాష్ట్రానికి చెందిన బీజాపూర్ జిల్లాలో ఈ పేలుడు జరిగితే ఘటనలో చనిపోయిన ముగ్గురు, గాయపడిన ఎస్సై తెలంగాణకు చెందిన వారు కావటం గమనార్హం. మందు పాతర పేలుడులో మృతి చెందిన ముగ్గురు జూనియర్ కమాండోల మృతదేహాలను పోలీసులు హెలికాప్టర్ ద్వారా వరంగల్ తీసుకొచ్చారు. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో మృతదేహాలకు పోస్టుమార్టం జరిపించారు. ఈ ఘటనలో గాయపడిన ఎస్సై రణధీరును మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని ఏఐజీ ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. డీజీపీ జితేందర్, గ్రేహౌండ్స్ డీజీ స్టీఫెన్ రవీంద్ర తదితరులు వరంగల్ కు చేరుకుని మందు పాతర పేలుడులో మృతిచెందిన జూనియర్ కమాండోల మృతదేహాల వద్ద నివాళి అర్పించారు. మావోయిస్టులు గతంలోనూ కర్రెగుట్టతోపాటు ఇతర ప్రాంతాల్లో మందు పాతరలు అమర్చారు. వాటిలో కొన్ని ఇప్పటికే పేలాయి. అలాగే ఆపరేషన్ కర్రెగుట్ట లో భాగంగా భద్రతా దళాలు ఇప్పటివరకు సుమారు 200 మందు మందుపాతరలను నిర్వీర్యం చేసినట్లు తెలుస్తుంది. ఆపరేషన్ కర్రెగుట్టలో కొద్ది రోజుల క్రితం కర్రెగుట్టపై మావోయిస్టులు అమర్చిన ప్రెజర్ బాంబు పేలి ఒక జవాన్ మృతిచెందగా తాజాగా మందు పాతర పేలి ముగ్గురు గ్రేహౌండ్స్ జూనియర్ కమాండోలు ప్రాణాలు కోల్పోవడం కలకలం సృష్టించింది. మరోవైపు తెలంగాణ- ఛత్తీస్ గడ్ రాష్ట్రాల సరిహద్దులో ఛత్తీస్ గడ్ రాష్ట్రంలో బుధవారం జరిగిన భారీ ఎన్ కౌంటర్ లో 19 మంది మావోయిస్టులు మరణించినట్లు వార్తలు వెలువడటం గమనార్హం. వరుస ఘటనలతో ప్రస్తుతం రెండు రాష్ట్రాల సరిహద్దులో యుద్ధ వాతావరణం కొనసాగుతున్నది.

### నివాళులర్పించిన మంత్రి సీతక్క

మందుపాతర పేలుడులో మృతి చెందిన జూనియర్ కమాండోల మృతదేహాలను పోస్టుమార్టం అనంతరం ఎంజీఎం ఆసుపత్రి నుంచి హనుమకొండలోని పోలీస్ హెడ్ క్వార్టర్ కు తరలించారు. మృతదేహాలకు హెడ్ క్వార్టర్స్ వద్ద రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు తదితరులు నివాళులు అర్పించారు.

# పోలీసులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

- భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్ : జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో హైదరాబాద్ యశోద హాస్పిటల్ సౌజన్యంతో పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల, ఆరోగ్య పరిరక్షణలో భాగంగా మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వైద్య శిబిరంలో సుమారు 650 మంది పోలీసు అధికారులు, సిబ్బంది, పోలీసుల కుటుంబ సభ్యులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ.. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని, అప్పుడే విధులు సమర్థంగా నిర్వహించగలరన్నారు. కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పి బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పి వేముల శ్రీనివాస్ భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, సీఐలు, నరేష్ కుమార్, మల్లేశ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రత్నం నగేష్ శ్రీకాంత్, కిరణ్, యశోద డాక్టర్లు మాజిద్, లోకేశ్వరి, శ్రావ్య సింధు, నవీన్, లిఖిషా, సాయి దుర్గా తదితరులు పాల్గొన్నారు.






# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి
- నీరుకుళ్లలో గోదాములకు శంకుస్థాపన

అక్షర దర్బార్, ఆత్మకూర్: రాష్ట్రంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం పీఏసీఎస్ పెంచికలపేట ఆధ్వర్యంలో నీరుకుళ్ల గ్రామంలో రూ 90 లక్షల వ్యయంతో నిర్మించనున్న గోదాములకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి భూమి పూజ, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. సహకార సంఘాల ద్వారా రైతులకు మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. కీలకమైన వ్యవసాయ రంగానికి సేవలందించడంలో పీఏసీఎస్‌లదే ముఖ్య పాత్ర అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సహకార సంఘాలను చైతన్యపరిచి అనేక రకాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో డిసిఒ సంజీవరెడ్డి, నోడల్ అధికారి రాధిక, డిసిసిబి డైరెక్టర్, పిఎసిఎస్ చైర్మన్ కంది శ్రీనివాస్ రెడ్డి , సీఈఓ లక్ష్మయ్య, డైరెక్టర్లు పాల్గొన్నారు.



గోదాం నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

## బహిరంగ ప్రదేశాల్లో
# మద్యం సేవిస్తే కఠిన చర్యలు

- ఇకపై ముమ్మరంగా పోలీస్ పెట్రోలింగ్
- ఎక్కడికక్కడే మందుబాబులపై చర్యలు
- బుధవారం ఒక్కరోజే 221 మందిపై పోలీస్ యాక్ట్ కేసులు
- వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్




అక్షరదర్బార్, హనుమకొండ:
వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎవరైనా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మందుబాబులను హెచ్చరించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పగలు, రాత్రి సమయాల్లో మద్యం దుకాణం పరిసరాలతో పాటు నిర్మానుష్య ప్రదేశాల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించడంతో పాటు నిర్మాణంలో ఉన్న భవనాలు, మనుషులు నివాసం లేని పురాతన భవనాల్లో తనిఖీలు నిర్వహించాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో బుధవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న మొత్తం 221 మందిపై సిటి పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేశారు. ఇందులో అత్యధికంగా జనగామ డివిజనల్ పరిధిలో 57 కేసులు నమోదు కాగా, హన్మకొండ డివిజన్ పరిధిలో 42 , ఘన్ పూర్ 40, కాజీపేట 24, వర్ధన్నపేట 24, నర్సంపేట 24, వరంగల్ 10 చొప్పున కేసులు నమోదు చేసినట్లు సీపీ వెల్లడించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడిన మందుబాబులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని, అలాగే మద్యం దుకాణాల పరిసరాల్లో ఎవరు కూడా మద్యం సేవించకుండా మద్యం దుకాణా యజమానులు తగు రీతిలో చర్యలు తీసుకోవాలని, లే కుంటే మద్యం దుకాణాలపై చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు. ఇకపై ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే డయల్ 100 నంబర్ కు సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.



# పరామర్శ

అక్షర దర్బార్, చిట్యాల : ఇటీవల మృతి చెందిన చిట్యాల మండలంలోని అందుకు తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దేవదాసు కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి ఓదార్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య మండల నాయకులతో కలిసి వెళ్లి దేవదాస్ కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు ఈ సందర్భంగా దేవదాసు చిత్రపటానికి పూలమాలలను వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్లకొండ కుమార్, బీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ,చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మట్టికే రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య,చిట్యాల టౌన్ కమిటీ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ హాజరై నివాళులర్పించారు.

# కాజీపేట ఏసీపీగా ప్రశాంత్ రెడ్డి

అక్షరదర్బార్, కాజీపేట: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కాజీపేట ఏసీపీగా పి ప్రశాంత్ రెడ్డి నియమితులయ్యారు. టీజీ సైబర్ సెక్యూరిటీ బ్యూరోలో డీఎస్పీగా పనిచేస్తున్న ప్రశాంత్ రెడ్డిని కాజీపేట ఏసీపీగా నియమిస్తూ డీజీపీ జితేందర్ గురువారం ఉత్తర్వులు విడుదల చేశారు. గతంలో కాజీపేట ఏసీపీగా పనిచేసిన తిరుమల్ హైడ్రా ఏసీపీగా కొద్ది రోజుల క్రితం బదిలీపై వెళ్లిన విషయం తెలిసిందే.



## 20 ఎకరాల్లో
# మామిడి తోట నష్టం.!

అక్షర దర్బార్, మల్హర్ : ఇటీవల రెండుమూడు రోజులు వరుసగా ఈదురు గాలివాన బీభత్సం సృష్టించడంతో తాడిచెర్లలో మామిడి తోటల్లో మామిడి కాయలు నేలరాలాయి. దీంతో మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఉద్యానవన శాఖ కాటారం డివిజన్ అధికారి వై.మణి, వ్యవసాయ శాఖ మండల అధికారి బి.శ్రీజ, వ్యవసాయ విస్తరణ అధికారి అనూషలు ఇటీవల సంయుక్తంగా ఫిల్డ్ సర్వేలు నిర్వహించారు. తాడిచెర్లలో దాదాపు 200 ఎకరాల్లో మామిడి తోటలు ఉన్నట్లుగా అధికారులు చెబుతున్నారు. 20 ఎకరాల్లో మామిడి కాయలు రాలినట్లుగా తెలిపారు.

## ఘనంగా హనుమాన్
# విగ్రహ పున: ప్రతిష్టాపన



అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండల కేంద్రంలో శ్రీ సీతా రామాంజనేయ స్వామి ఆలయం పునర్నిర్మాణం దాతల సహాయ సహకారాలతో ఆలయ పురోహితులు గోపి శర్మ ఆధ్వర్యంలో ఆచార్యులు కిరణ్ కుమార్ నేతృత్వంలో గురువారం ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ నిర్వాహకులు యాంసాని వెంకటేష్, సంగని శ్రీనివాస్,గోళ్ళ సత్యం, కొక్కిరాల దేవేందర్ రావు, సంగని సుజాత, కుడ్ల రాజు, ఇరువాల మొగిలి, భక్తులు పాల్గొన్నారు.


Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278★ RNI NO. TELTEL/2022/81915